ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం



మే డే వేడుకల్లో హోం మంత్రి మహమూద్ అలీ



కార్వాన్‌లో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న దేవర చంద్రశేకర్



జియాగూడలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి తదితరులు



మేడే వేడుకల్లో మెట్టు వెంకటేష్, కె.బాలకృష్ణ తదితరులు

చాంద్రాయణగుట్ట: కార్మికులు, కర్షకలకు న్యాయం జరిగేలా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. మే డే సందర్భంగా ఉప్పుగూడ డివిజన్‌లోని సాయిబాబానగర్‌లో బీఆర్‌టీయూ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 నుంచి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా ముఖ్యమంత్రి సముచిత నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. పుస్తె శ్రీకాంత్, ముప్పిడి సీతారాంరెడ్డి, రసం దిలీప్‌కుమార్, సాయిలు, సాపకృష్ణ, బ్రహ్మచారి, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

అబిడ్స్‌లో..

అబిడ్స్: నాంపల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకటేష్, జీహెచ్‌ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలు చేశారు. కార్మికుల కృషితోనే సమాజం ముందుకు పోతుందన్నారు. పూజారిలాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రేయస్సుకు అందరూ పాటుపడాలి

కార్మికుల శ్రేయస్సుకు ప్రతిఒక్కరూ పాటుపడాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గోషామహల్ జోనల్ కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఎండీ అబ్బాస్, జంగయ్య, నాగేశ్వర్, తుపాకి ఆంజనేయులు, వెంకటేష్, గంగాపురి, గోపాల్, కిరణ్, నర్సింహ, సత్యనారాయణ, అంజయ్య పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్‌లో..

సుల్తాన్‌బజార్: కార్మికులకు సీఎం కేసీఆర్ క్రమబద్ధీకరించడంపై తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాబర్ట్ బ్రూష్, జాలిగామ అశోక్ హర్షం వ్యక్తం చేశారు. మే డే కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం డీఎంహెచ్‌ఎస్ క్యాంపస్‌లోని సంఘం కార్యాలయంలో జెండాను ఎగరవేశారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణలో సీఎం కేసీఆర్ ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. సంఘం నాయకులు లావణ్య, పద్మజ, గోపీకృష్ణ, శ్రీకాంత్, అబ్బాస్, జనార్దన్ పాల్గొన్నారు.

ఏక్తా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

యాకుత్‌పురా: మే డే ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఏక్తా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం సోమవారం దారుషిఫాలో వేడుకలు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ పరిశుద్ధ్య కార్మికులు, సభ్యులు, రోజువారి కార్మికులు ప్రపంచ కార్మికుల ఐక్యత్య వర్ధిల్లాలి అంటూ బ్యానర్ ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మహ్మద్‌అహ్మద్, ఐలేష్ యాదవ్, మౌనిక, యాదమ్మ పాల్గొన్నారు.

గోల్కొండలో..

గోల్కొండ: మే డే ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. సీఐటీయూ ఆధ్వర్యంలో గోల్కొండ ఏరియా ఆస్పత్రి, గుడిమల్కాపూర్ యాదవ భవన్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి.

జియాగూడలో..

జియాగూడ: బీజేపీ హయాంలో గ్యాస్, సిలిండర్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరిగాయని, అదే మోతాదులో కార్మికుల కనీస వేతనాలు పెంచకపోవడం వల్ల పేద ప్రజలు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మే డే సందర్భంగా జియాగూడలోని 2జే బస్టాప్ కమేళా, కేశవస్వామినగర్ బైపాస్ రోడ్డు, పటేల్ హోటల్ చౌరస్తాలో జెండా ఎగరవేశారు. సీపీఎం, సీఐటీయూ నాయకులు చుక్క నర్సింహ, శశికళ, నాగేశ్వర్‌రావు, మల్లేష్, సాంబయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.



మేడే వేడుకల్లో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాబర్ట్ బ్రూష్, అశోక్‌లు తదితరులు



గోషామహల్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌యాదవ్



పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్‌యాదవ్



గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో..



గుడిమల్కాపూర్ యాదవ చౌరాస్తా వద్ద..

క్లుప్తంగా...

నేడు మైసమ్మ ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

డబీర్‌పురా: డబీర్‌పురా రాజనర్సింహానగర్‌లోని మైసమ్మ ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చిగురు బాల్‌రాజ్ తెలిపారు. వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని సర్వాంగా సుందరంగా అలకరించారు. వార్షికోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు.

నూతన కార్యవర్గం



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న నూతన కమిటీ సభ్యులు

యాకుత్‌పురా: పాతబస్తీ హరిబౌళి అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా రామ్‌దేవ్ అగర్వాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి ఆలయ ప్రార్థన మందిరంలో నిర్వహించిన ఆలయ కమిటీ సమావేశంలో సభ్యులు గత కొనేళ్లుగా కమిటీ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్యాట్రన్‌గా జి.నిరంజన్, సలహాదారులుగా డాక్టర్ ఆవుల భరత్ ప్రకాష్, జి.రాజారత్నం, ఉపాధ్యక్షులుగా ఎం.కృష్ణ, డి.ఆర్.ప్రభకర్, ఎం.వినోద్ కుమార్, కార్యదర్శిగా కే.దత్తత్రేయ, కోశాధికారిగా ఏ. సతీష్ కుమార్, సంయుక్తా కార్యదర్శులుగా ఎం.విజయ్ కుమార్, జగ్మహన్ కపూర్, చేతన్ కుమార్ సూరి, కార్యనిర్వహక కార్యదర్శిగా ఎస్.పి క్రాంతికుమార్ కార్యవర్గ సభ్యులుగా విజయ్ కుమార్,గోపాల్, శ్రీనివాస్, దినేష్, రాజు. ముకేష్ యాదవ్, బస్వరాజు, లోకేష్ కుమార్ సుగాంధిలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు అమ్మవారికి ప్రత్యే పూజలు నిర్వహించారు.

పాలాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఐటీఐ కాంట్రాక్ట్ ఉద్యోగులు

విజయనగర్‌కాలనీ: ఐటీఐలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శిక్షణాధికారులను రెగ్యులరైజ్ చేసేందుకు సీఎం కేసీఆర్ సముఖత వ్యక్తం చేయడంతో కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ మేరకు సోమవారం మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పారిశ్రామిక ఉపాధి శిక్షణా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి చాంద్‌పాషా, వైస్ ప్రెసిడెంట్ శ్రీదేవి, జాయింట్ సెక్రెటరీ జ్యోతి, ప్రచార కార్యదర్శి సాహితి, శివ నాయక్, బాలవర్ధిరాజు పాల్గొన్నారు.

ఘనంగా ఆరాధన మహోత్సవాలు

చార్మినార్: రాజన్నబావి శివాజీనగర్‌లోని వీర బ్రహ్మంగారి మఠం, సంతోషిమాత ఆలయంలో పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలను ఘనంగా జరిగాయి. ఉదయం 5 గంటలకు సుప్రభాతో ఉపనిషత్ పారాయణం, స్వామి వారి అభిషేకం, విశేష అలంకరణ, గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ ప్రతిష్టా అంకురార్పణ, గణపతి హోమం, స్వామి వారి మూలమంత్ర హవనం, పుర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేంకటేశ్వర కళాక్షేత్రం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

ఈఎస్ఐ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

సుల్తాన్‌బజార్: కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు తొలి సంతకం చేసిన సీఎం కేసీఆర్‌కు కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎంతో రుణపడి ఉంటారని తెలంగాణ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఈఎస్ఐ అధ్యక్షుడు మహ్మద్ ఫారూఖ్ అన్నారు. ఈ మేరకు సోమవారం కోఠి డీఎంహెచ్‌ఎస్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ లాగే వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. లేదా కాంట్రాక్ట్ పద్ధతిన తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఈఎస్ఐ ఉద్యోగులను గుర్తించాలని కోరారు.

వీర జవాన్లకు నివాళి

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లోని ఆలె నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సోమవారం ఉగ్రవాదుల దాడుల్లో ఇటీవల మరణించిన వీర జవాన్లకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బాక్సింగ్ కోచ్ సత్యనారాయణ నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగా రమేష్, మారుతి రావు, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో పాల్గొన్న డీసీ సూర్య కుమార్

చార్మినార్: చార్మినార్ శాసనసభ నియోజకవర్గం లోని ఓటర్ లిస్టుపై జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోన్ సర్కిల్–9 డిప్యూటీ కమిషనర్ సూర్య కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చార్మినార్ శాసనసభ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ పాల్గొని నియోజకవర్గంలోని ఓటర్ల నమోదు, డబుల్ ఎంట్రీ తొలగింపులతో పాటు ఆధార్ కార్డుతో ఓటర్ ఐడీ లింకేజీ తదితర అంశాలపై డిప్యూటీ కమిషనర్‌ను నిలదీశారు. ఇందుకు సంబంధించి తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తాము ఈ సమావేశం నిర్వహిస్తున్నామని బదులిచ్చారు. ఓటర్ లిస్టుపై సమగ్రమైన సమాచారం లేనప్పుడు తూతూ మంత్రంగా ఈ సమావేశాలను నిర్వహించడం ఎందుకని మహ్మద్ సలావుద్దీన్ లోధీ డీసీని ప్రశ్నించారు. దీనికి ఆయన జవాబిస్తూ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి పుష్పా ఠాకూర్ పరిశీలిస్తున్నారన్నారు. కొత్త ఓటర్ల నమోదు, ఆధార్ కార్డుల లింకేజీ తదితర సమాచారం సైతం డీసీ దగ్గర లేదని... అలాంటప్పుడు ఈ సమావేశాలు ఎందుకని మహ్మద్ సలావుద్దీన్ లోధీ విలేకర్లకు వివరించారు. ఈ సమావేశంలో మజ్లిస్ పార్టీ పత్తర్‌గట్టి కార్పొరేటర్ సోహేల్ ఖాద్రీ, బీజేపీ నాయకుడు ఉమామహేంద్ర, బీఆర్‌ఎస్ నాయకుడు టి. దాస్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ స్థాయిలోనే పరిశోధనా సంస్కృతిని పెంచాలి




మాట్లాడుతున్న కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్

చార్మినార్: చదువంటే కేవలం పాఠ్య పుస్తకాలకు, మార్కులకు పరిమితం చేయకూడదని డిగ్రీ స్థాయిలోనే విద్యార్థుల్లో పరిశోధనా సంస్కృతిని పెంచాలనే ఉద్దేశ్యంతోనే జిజ్ఞాస–స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల పోటీలు నిర్వహిస్తున్నామని కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. తెలంగాణ కళాశాల విద్యాశాఖ ఆరేళ్లుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిజ్ఞాస–విద్యార్థి స్టడీ ప్రాజెక్టుల రాష్ట్ర స్థాయి ప్రదర్శనల ప్రారంభ వేడుక సిటీ కళాశాల ఆజమ్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ స్థాయి నుండే విద్యార్థులలో పరిశీలన, అవగాహన, విశ్లేషణను పెంపొందిస్తే విశ్వవిద్యాలయాలల్లో పరిశోధనా ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. ఈ సంవత్సరం కళాశాల స్థాయిలో 2400కు పైగా ప్రాజెక్టులపై 12000 మంది విద్యార్థులు కృషి చేశారని.. అందులో నుంచి 1129 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ అధ్యక్షతన వహించిన ఈ సభలో సంయుక్త సంచాలకులు ఆచార్య జి.యాదగిరి, ఆచార్య రాజేందర్ సింగ్, డాక్టర్ డి.టి.చారి, డాక్టర్ సౌందర్య జోసెఫ్, డాక్టర్ కుమార స్వామి, డాక్టర్ దినేశ్ పాల్గొన్నారు. తొలిరోజు ఆంగ్లం, తెలుగు సబ్జెక్టుల్లో 55 ప్రాజెక్టుల ప్రదర్శన, మూల్యాంకనం సిటీ కళాశాలలో సాగింది. 2, 3వ తేదీల్లో సిటీ కళాశాలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్, నాంపల్లి కూడా ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరిస్తున్నారు.


మద్యం మత్తులో రోడ్డుపై వీరంగం.. వ్యక్తికి జైలు

దూద్‌బౌలి: మద్యం మత్తులో రోడ్డుపై అల్లరి సృష్టించి ప్రజలకు ఇబ్బంది కలిగించిన వ్యక్తికి సోమవారం 1వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు 30 రోజుల జైలు శిక్ష, రూ.500ల జరిమానా విధించినట్లు హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ నరేశ్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుస్సేనీఆలం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పంచ్‌మోహల్లా ప్రాంతంలో మద్యం తాగిన మత్తులో ఇంజన్‌బౌలి ప్రాంతానికి చెందిన షేక్ ఇమ్రాన్ (24) గత నెల 30న రోడ్డుపై వెళ్లే వారితో పాటు స్థానికులతో దుర్భాషలాడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న హుస్సేనీఆలం పోలీసులు అక్కడికి చేరుకొని షేక్ ఇమ్రాన్‌కు ఎంత నచ్చచెప్పినా.. వినకుండా పోలీసులతో దురుసుగా ప్రవర్తించడంతో పాటు పోలీసు విధులకు ఆటంకం కలిగించాడు. తప్పని పరిస్థితుల్లో అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి ఓ బ్లేడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. షేక్ ఇమ్రాన్‌ను పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. విచ్చలవిడిగా మత్తు పదార్థాలు సేవించి స్థానికులకు భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ నరేశ్ కుమార్ హెచ్చరించారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం



ఖాసిం బీ (ఫైల్)



ఫర్హీన్ బేగం (ఫైల్)

గౌలిపురా: వృద్ధురాలు అదృశ్యమైన ఘటన భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..తలాబ్‌కట్టా నషేమాన్‌నగర్‌కు చెందిన ఖాసీం బీ (70) గత నెల 28న ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రాంతాలు, స్నేహితులు, బంధువుల వద్ద వాకబు చేసినా ఫలితం లేకుండా పోయింది. తన తల్లి కనిపించడం లేదని కుమారుడు అబ్దుల్ సాజిద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మరో ఘటనలో యువతి..

యువతీ కనిపించకుండా పోయిన ఘటన భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మోయిన్‌బాగ్ మసుదియా ఫంక్షన్‌హాల్ ప్రాంతానికి చెందిన మహ్మద్ యూసుఫ్ కూతురు ఫర్హీన్ బేగం (20)కు హసన్‌తో వివాహం నిశ్చయమైంది. కొన్ని అనివార్య కారణాలతో వివాహం వాయిదా పడింది. కాగా గత నెల 28న మధ్యాహ్నం ఫర్హీన్ బేగం కనిపించకుండా పోయింది. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రాంతాలు, స్నేహితులు, బంధువుల వద్ద వాకబు చేయగా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మొదటి రోజు కొత్త సచివాలయానికి సోమవారం వచ్చిన సీఎం కేసీఆర్‌ను తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, కామారెడ్డి జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షులు ముజిబోద్దీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు మెమొంటో అందజేశారు. అత్యద్భుతంగా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన సచివాలయం నిర్మాణం చేయడం సీఎం కేసీఆర్‌తో సాధ్యమైందని తెలిపారు.
– సాక్షి,సిటీబ్యూరో

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నందకిశోర్ వ్యాస్ బిలాల్, ధన్‌రాజ్, సంతోష్‌గుప్తా, ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్: సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ పేరు నామకరణం చేయడంతో గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ బీఆర్‌ఎస్ నేతలు ఆనంద్‌కుమార్ గౌడ్, సంతోష్‌గుప్తా, ధన్‌రాజ్, మమతా గుప్తా, ఆల పురుషోత్తమ్ రావు, ముఖేష్‌సింగ్, శాంతిదేవి, శంకర్, భజన్, నరేష్‌గౌడ్, పప్పుమాత్రే, కోటి శైలేష్ కురుమ, అనితలతో పాటు పలువురు నాయకులు పాలాభిషేకం చేసి సీఎం కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నందకిశోర్ వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ.. దళితుల సంక్షేమం సీఎం కేసీఆర్ ప్రభుత్వ మయాంలోనే కొనసాగుతుందన్నారు.

జైన్ సంస్థాపన దినోత్సవం



జెండావిష్కరణలో పాల్గొన్న జైన్ నాయకులు

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లోని బేలాలోని జైన్ ఆలయ ప్రాంగణంలో సోమవారం జైన్ సంస్థాపన దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జైన్ నాయకులు సుభాష్ మునోత్, సుభాష్, సురేశ్, వజీర్ చంద్, సురేశ్ బోరా, గౌతం సిసోడి పాల్గొన్నారు.

వర్ష బీభత్సం

యాకుత్‌పురా: ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి యాకుత్‌పురాలో పలు లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. ఉరుములు, ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి యాకుత్‌పురా రైల్వే బ్రిడ్జి, ఎస్ ఆర్టీ కాలనీ, గంగానగర్ నాలా, మదీనానగర్, ధోబీఘట్, యశ్రఫ్ నగర్, తలాబ్‌కట్టా, అమాన్ నగర్–బీ, మురాద్‌మహల్, నషేమాన్‌నగర్, సిద్దిఖీ నగర్, భవానీనగర్ తదితర లోతట్టు ప్రాంతాల్లో వర్షాపు నీరు రోడ్లపై నిలిచి పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రెయిన్‌బజార్ డివిజన్ మజ్లిస్ పార్టీ నాయకులు, స్థానికులతో కలిసి రోడ్లపై ఉన్న మ్యాన్‌హోల్ పైకప్పుల వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించి నీరు ముందుకు సాగేందుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం అక్కడికి చేరుకున్న జీహెచ్‌ఎంసీ ప్రత్యేక బృందలు సహాయక చర్యలు చేపట్టారు.

భారీ వర్షం.. రోడ్లు జలమయం

గోల్కొండ: వరుసగా కురుస్తున్న అకాల వర్షాలకు రోడ్లు జలమయమవుతున్నాయి. టోలిచౌకి వద్ద భారీగా వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మరోవైపు షేక్‌పేట్, గోల్కొండ డివిజన్లలోని లోతట్టు బస్తీల్లో వర్షపు నీరు ప్రవహిస్తోంది. కార్వాన్ మొఘల్‌ఖనాలా రోడ్డు, మెహిదీపట్నం ప్రధాన బస్టాప్, అహ్మద్‌నగర్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై కాలువలా వర్షపు నీరు ప్రవహిస్తుంది. టోలిచౌకి–టూంబ్స్ రోడ్డులో వరదనీరు చేరడంతో ద్విచక్ర వాహనాలు ముందుకు కదలేని పరిస్థితిలో ఉన్నాయి.



ఉస్మాన్‌గంజ్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్

ఎమ్మెల్యే పర్యటన..

అబిడ్స్: వర్షంతో ప్రజలు పలు ప్రాంతాల్లో అవస్థలకు గురయ్యారు. బేగంబజార్, ఎంజేమార్కెట్, ఉస్మాన్‌గంజ్, నాంపల్లి, ఆగాపురా, సీతారామ్‌బాగ్, ఆసిఫ్‌నగర్, గుడిమల్కాపూర్ ప్రాంతాల్లో భారీ ఎత్తున వర్షం కురిసింది. సోమవారం తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురవడంతో ప్రజలు నానా ఇక్కట్లపాలయ్యారు. ఉస్మాన్‌గంజ్ తదితర ప్రాంతాల్లో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పర్యటించి అధికారులతో వేగవంతంగా పనులు చేయించారు.



టోలిచౌకి బస్తీలో రోడ్డుపై పారుతున్న వర్షపు నీరు



జలమయమైన యాకుత్‌పురా రైల్వే బ్రిడ్జి రోడ్డు



వాహనదారులను సురక్షితంగా పంపుతున్న మజ్లిస్ పార్టీ నాయకులు

'రవాణా శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి'



మాట్లాడుతున్న మహ్మద్ మక్కీ

చార్మినార్: స్క్రాప్‌గా మారిన ఆటోలను అడ్డగోలుగా అమ్ముకుంటున్న రవాణా శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిటీ ఆటో, మోటార్, క్యాబ్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ మక్కీ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అక్తర్ అహ్మద్, జావీద్ ఖాన్‌తో కలిసి మాట్లాడారు. ఈ నెల 3న ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నామన్నారు. 2008 నుంచి 202 వరకు మొత్తం 80 వేల ఆటోలు తుక్కుగా ఉన్నాయని ఆర్టీఏ రికార్డులు చెబుతున్నాయన్నారు. అయినప్పటికీ.. ఆ ఆటోలు సైతం రోడ్డుపై తిరుగుతున్నాయని మండిపడ్డారు. ఈస్ట్, వెస్ట్ జోన్ల ఆర్టీఏ అధికారులు, స్క్రాప్ డీలర్లు కుమ్మక్కై ఆటోలను అక్రమంగా రూ.50 వేల నుంచి రూ.70 వేలకు విక్రయిస్తున్నారని.. ఇప్పటి వరకు దాదాపు 7 వేల ఆటోలు రోడ్డుపైకి వచ్చినట్లు సమాచారం ఉందన్నారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి, గవర్నర్, చీఫ్ సెక్రటరీ, రవాణా శాఖ మంత్రి, జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్, జిల్లా కలెక్టర్లకు ఆధారాలు సమర్పించినట్లు ఆయన గుర్తుచేశారు.

అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

గన్‌ఫౌండ్రీ: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయాలని లోక్‌సత్తా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ తీర్మానించింది. సోమవారం గన్‌ఫౌండ్రీలోని సూర్యలోక్ కాంప్లెక్స్‌లో లోక్‌సత్తా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అవినీతి పేరుకుపోయిందని, దళితబంధు పథకంలో ఎమ్మెల్యేలు కమీషన్ తీసుకున్నారని ముఖ్యమంత్రి ప్రకటించడం సమస్య తీవ్రతకు అద్దం పడుతుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు రవీందర్, రంగాచారి, శివరామకృష్ణ, వంశీ ప్రసాద్, సరోజదేవి తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ నాయకులకు సన్మానం

సుల్తాన్‌బజార్: టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శిగా ఎన్నికైన మామిళ్ల రాజేందర్, జగదీశ్వర్‌ను టీఎన్జీఓస్ డీఎంహెచ్‌ఎస్ యూనిట్ సోమవారం టీఎన్జీఓస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఎస్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్, హరి మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలపై టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ ఎంతో కృషి చేస్తుందన్నారు. మామిళ్ల రాజేందర్ అధ్యక్షతన ఉద్యోగులు తమ హక్కులను సాధించుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, విష్ణువర్ధన్, రామినేని శ్రీనివాస్ చక్రధర్, క్రాంతి, భరణికుమారి పాల్గొన్నారు.